RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 06 పేజీలు: 08 శుక్రవారం 20 జూన్ 2025

# మెట్రో విస్తరణకు అనుమతివ్వండి



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ రెడ్డివిజ్ఞప్తి చేశారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2కు అవసరం ఎంతో ఉందని వివరంగా తెలియజేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో వారి నివాసంలో గురువారం సమావేశమయ్యారు. రూ. 24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో ఫేజ్-2కు సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

# చిత్తశుద్ధితో పని చేస్తున్నాం..

ప్రజా గొంతుక డెస్క్

- ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం
- ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక
- సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



# తిరుమలలో ప్రయాణం పూర్తి ఉచితం



ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఉచిత సర్వీసులను ప్రారంభించారు.





# ప్రతి హామీ అమలుచేసి తీరుతాం

ప్రజా గొంతుక డెస్క్ చెప్పిన మాటలను ఇచ్చిన హామీలను అమలు చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీరుతామని అన్నారు.

# నీళ్ల వాటాపై సీఎం చెప్పేవి అబద్దాలు


ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ కు బేసిక్స్ తెలియవ్.. బేసిన్సి తెలియవని సెటైర్ వేశారు మాజీ మంత్రి హరీశ్ రావు. దేవాదుల ఏ బేసిన్ లో ఉందో రేవంత్ కు తెల్వదన్నారు. ముఖ్యమంత్రి అశ్రద్ధ నిన్న బయటపడిందని విమర్శించారు.బనకచర్లపై రేవంత్ అసత్యాలు చెప్పారన్నారు. ఆంధ్రా దోపిడి అడ్డుకోమంటే తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ తరపున బనకచర్ల ప్రాజెక్ట్ ఆపడానికి సహకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తామ మద్దతిస్తామన్నారు. బనకచర్లపై సర్కార్ ను నిద్ర లేపింది బీఆర్ఎస్..తాను ప్రశ్నిస్తేనే సీఎం ఢిల్లీకి లేఖలు రాశారని చెప్పారు హరీశ్ .





# తెలంగాణపై ఎప్పుడైనా గొడవపడ్డానా

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.తెలంగాణ నుంచి ఏపీకి వచ్చి సముద్రంలోకి కలిసిపోయే మిగులు జలాల విషయంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి నీటిని ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, ఆ మాటకొస్తే పోలవరం తప్ప మిగతా ప్రాజెక్టులేవీ అనుమతులు లేనివే అన్నారు.అలాగే మనంకొట్లాడుకుంటే ఎవరికి లాభం అంటూ పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని చంద్రబాబు ప్రశ్నించారు.అయినా తాను తెలంగాణపై ఎప్పుడైనా గొడవపడ్డానా అని ప్రశ్నించారు.





# రప్పా రప్పానా తాటతీస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఒక వైపు పాజిటివ్ తో యోగా జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారు.. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లు బలి ఇచ్చి రప్పా రప్పా అనేవారు.. ఇప్పుడు.. ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని సీఎం చంద్రబాబు, హెచ్చరించారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

మాల సంక్షేమ సంఘం కొత్త కమిటీకి శుభాకాంక్షల వెల్లువ
ఉప్పల్, ప్రజా గొంతుక ప్రతినిధి 19 జూన్ 2025



నూతనంగా కొలువుదీరిన చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు నీరుడు అంజన్ కుమార్, కోంద్ర లింగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు మాస శేఖర్, ప్రధాన కార్యదర్శి, మంచినీళ్ళ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ అనుముల వీర, కోశాధికారి కోంద్ర కనకరాజు లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి, మాలల చైతన్యం కోసం పాటుపడాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోంద్ర రాములు, పొడిశెట్టి కృష్ణ, వడ్డెపల్లి వెంకటేష్, బైలిక మహేందర్ కే.రవికుమార్, మహేందర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ పాఠశాలలో జాతీయ పఠన దినోత్సవం

పాల్గొన్న బీసీ నేతలు(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 19




నేడు జాతీయ పఠన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నేతాజీ హై స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పతి శ్రీనివాస్ విద్యార్థులతో జాతీయ పఠన దినోత్సవం పురస్కరించుకునిమాట్లాడుతూ,...పుస్తకాలతో స్నేహం పెంచుకోనీ, పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక పుస్తకం అనేది 100 సంవత్సరాలు అనుభవంతో సమానమని, నేటి యుగంలో పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా చదివితేనే కాంపిటేటివ్ పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా బీసీ రాజ్యాధికార సమితి పట్టణ అధ్యక్షుడు చేగొండి మురళీ యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, మరియు ఉపాధ్యాయులు రమావత్ భీమ్లా, నూరి బేగం, అలివేలు, ధరావత్ సునీత, దేవకి కళ్యాణి, జబీన్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# బాచుపల్లి లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్.ఎమ్.సీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు నల్లమల్లి సామ్రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.






# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

లబ్ధిదారులకు ఆవుల రాజిరెడ్డి మరియు చింతల వెంకట్రాంరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన అవుసుల నరేందర్ కి 60,000 వేలు రూపాయల, గజేంద్రుల మమత కి 50,000 వేల రూపాయల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మరియు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా కంపోస్టు తయారీ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సూచనలతో గురువారం రోజున కోరుట్ల మునిసిపాలిటీలో కల్లూరు రోడ్ లో గల జిల్లా ప్రాథమిక బాలికల పాఠశాలలో కంపోస్ట్ పిట్ యూనిట్ ఏర్పాటు మరియు కంపోస్ట్ ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తయారు చేసుకున్న ఎరువుని స్కూల్లో ఉన్న పండ్ల చెట్లకు మరియు పూల చెట్లకు ఎరువుని వాడవచ్చు. మరియు విద్యార్థులతో మీ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి తడి చెత్త తో ఇంటి వద్దనే ఎరువు తయారు చేసుకొని పొడి చెత్తను మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు.మరియు ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ముక్కెర హేమంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వలీమ వేడుకలో పాల్గొన్న...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్టార్ పంక్షన్ హాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇసాక్ భమర్ది వలీమా వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, టిఎన్ఆర్ జగదీష్, దడవాయి నర్సింహులు, చేపల చిన్న,కౌసర్ బేగ్,ఇలియాస్,అయ్యప్ప తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలంలోని బోనకల్ జడ్పీఎస్ ఎస్ హైస్కూల్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో "తెలంగాణ సాంస్కృతిక సారథి" చాపలమడుగు కోటేశ్వరరావు బృందం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా "ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచితంగా విద్య, మధ్యాహ్నం సన్న బియ్యం తో భోజనం ఒక్కొక్కరికి రెండు జతల ఉచిత యూనిఫాం ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందిస్తుందని ప్రైవేటు పాఠశాలలకూ ధీటుగా ఇంగ్లీష్ లోప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యను అందిస్తుందని వివరించడం జరిగింది కార్యక్రమంలో బోనకల్ యం ఇ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు . పాల్గొన్న కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు బంక భద్రయ్య, బాణోత్ రవి పరకాల అజయ్ పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

లబ్ధిదారులకు ఆవుల రాజిరెడ్డి మరియు చింతల వెంకట్రామిరెడ్డి అందజేత.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన అవుసుల నరేందర్ కి 60,000 వేలు రూపాయల, గజేంద్రుల మమత కి 50,000 వేల రూపాయల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మరియు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 19:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,సాకారంతో శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాండలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల్ల వెంకటేష్, కుల్ల సత్యం, కుల్ల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కవర్ల యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకున్నజిల్లాఅడిషనల్కలెక్టర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 19:




మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానమునకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ విచ్చేయడం జరిగింది.వారికి ఆలయ ఈవో సారా శ్రీనివాస్ మరియు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.మరియు శాలువాతో సత్కరించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు ఎమ్మెల్యే వివేకానంద

-జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి 126- జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన బి.శ్రీనివాస్ (37) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతనిచ్చే ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా గురువారం స్థానిక కార్పొరేటర్ జగన్ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు బి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాజిద్, మైముద్, ఆజమ్, మద్ది శ్రీనివాస్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యు జె జిల్లా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా బాలే శివప్రసాద్ కు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వశ్రీరాంపూర్





జర్నలిస్టు వృత్తి సమాజంలో అత్యంత విలువ కలిగినదని ఆ వృత్తి కత్తి మీద సాము లాంటిదని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య లు కు అన్నారు .పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన టి యు డబ్ల్యు జె (ఐజేయు) జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న బాలే శివప్రసాద్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పలువురు నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శివప్రసాద్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, దొమ్మటి రాజయ్య, తదితరులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివప్రసాద్ మరిన్ని పదవులు అధిరోహించాలని, సదా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని కోరుకున్నారు, నిజాలను నిర్భయంగా వెలికి తీసే సూర్య దినపత్రికలో శివప్రసాద్ పనిచేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు బంగారు రమేష్,అటికం శంకర్ గౌడ్, దాసరి స్వామి, మొగిలి సదానందం, జనగామ రవి, నాయకులు గోలి సుధాకర్,నేదురు రమేష్, గీసరాజు ,సంజీవరెడ్డి, ఆషాడపు సురేష్, ఎండి రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# మల్యాల లో రాహుల్ గాంధీ జన్మదినవేడుకలు

ప్రజా గొంతుక /మల్యాల

మల్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియతమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భావి భారత ప్రధాని, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..అలాగే యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, మరియు పెన్నుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగుల పేట సంజీవ్, దీండు ప్రవీణ్ , కంచర లక్ష్మణాచారి, ఎండి ఇమామ్ కోరపు వెంకటేష్ , నాగులపేట సంజీవ్ , వీరబత్తిని ప్రసాద్, నల్ల తిరుపతిరెడ్డి , కటకం వినయ్, ప్రతాప్, బాబు, మల్లయ్య , నక్కా అనిల్, కంటే అరుణ్, నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం రామాంజనేయులు, కట్టుకూరి ప్రశాంత్, హరినాథ్, శంకర్ గౌడ్, రామగిరి మురళి, గుర్రం వెంకన్న , భోగరాజు, శంషుద్దీన్ , సల్మాన్ , కోరే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం

పౌర సరఫరాల శాఖ నిర్లక్ష్యం! ప్రజా గొంతుక న్యూస్ జూన్,19/ భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలో హోటల్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తూ లక్షల రూపాయల మేర ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ (14 కేజీలు) ధర ప్రస్తుతం రూ. 892 ఉండగా, వాణిజ్య సిలిండర్ (19 కేజీలు) ధర రూ. 1906 గా ఉంది. ఈ ధరల వ్యత్యాసం కారణంగా హోటల్ యజమానులు అధిక ధర ఉన్న వాణిజ్య సిలిండర్లను వాడకుండా, తక్కువ ధరకే లభించే గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగిస్తున్నారు. పట్టణంలోని ఏ హోటల్‌లో చూసినా గృహ వినియోగ సిలిండర్లే దర్శనమిస్తుండటం గమనార్హం.మరోవైపు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఉండాల్సిన సిలిండర్లు బహిరంగ మార్కెట్‌లో కూరగాయలు అమ్మినట్లుగా విక్రయించబడుతున్నాయి. ఇది పౌర సరఫరాల శాఖ నిఘా వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్ల విక్రయం ద్వారా గ్యాస్ ఏజెన్సీలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నాయని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న సబ్సిడీని దుర్వినియోగం చేస్తూ హోటల్ యజమానులు లాభపడుతుండగా, పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే అధికారులు రంగంలోకి దిగి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా, నిజమైన లబ్ధిదారులకు సబ్సిడీ అందకుండా పోయే ప్రమాదం ఉంది.

# ఆద్యంతంఉత్సాహభరితంగా సాగిన బడిబాట

జూన్ 19 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 జూన్ నుండి మొదలు 19 జూన్ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిభావంతంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారంగా తల్లిదండ్రుల సమావేశాలు విద్యార్థుల ప్రవేశం కోసం ఇంటింటి ప్రచారం స్థానిక విద్యాభిమానులతో సమావేశాలు గ్రామసభలు ర్యాలీలు నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగత సంబరాలు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం సహిత విద్యా బాలిక విద్య దినోత్సవ సందర్భంగా సెమినార్లు తో పాటు ముగింపు రోజైన గురువారం నాడు విద్యార్థులకు క్రికెట్ సాఫ్ట్ బాల్ లాంటి టీం గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించి వీటన్నిటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బీర సతీష్ పదివేల విలువచేసే స్పోర్ట్స్ టీషర్టులను విద్యార్థులకు వితరణ చేశాడు గత 15 రోజులలో ఇంచార్జ్ ప ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చక్కటి సమన్వయంతో చేస్తున్న కృషి వల్ల గతంలో ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు కూడా ఈ పాఠశాలలో ప్రవేశం పొందుతున్నారని ఉపాధ్యాయులంతా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎడ్యుకేషన్ గ్యారెంటీ ఇస్తున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత తెలియజేశారు.....



# పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం. ప్రజా గొంతుక న్యూస్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కొ కుటుంబాలకి. రూ 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ సిరిగద్దే ఉపేందర్ మాజీ ఎంపిటిసి గొల్ల లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ షేక్ సైపుద్దీన్ రావూరి యాకోబ్రావ్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య గోపోజు నవీన్ షేక్ సలీం షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

– కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సభ్యులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనాయకులు పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు కలిసి ప్రారంభించారు...ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ మాట్లాడుతూ దేశానికీ విశ్వాసనీయత కలిగిన ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాటం చేసిన నిజమైన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు..అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు...కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఖయ్యూం సద్దాం,సుకన్య, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,ధరూర్ రవి, డి.ఆర్.శ్రీధర్,పాతపాలెం ఆనంద్ గౌడ్

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

దేశ కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టి తమ అభిమానాన్ని చాటుకుంటూ రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్ సేవాదళ్ అధ్యక్షుడు అదురి శ్రీను మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పట్టణ ఐ ఎన్ టీ యూ సి అధ్యక్షుడు బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరి వంశీ కృష్ణ పతేయ్ పరవు సంగయ్య సంపసల రామకృష్ణ తలుపుల వెంకటేశ్వర్లు కోట డేవిడ్ మాగం ప్రసాద్ బండారి నర్సింహారావు మోదుగుబాబు రామారావు ఆవులకిరణ్ మునుగోటి వెంకటేశ్వర్రావు యర్రగుంట రమేష్ తన్నీరు రామకృష్ణ మైలవరపు చక్రి మొహమ్మద్ రహీం సాలిక సురేష్ రామకృష్ణ మరియు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# మద్యం మాఫియా బెల్ట్ షాపుల దందా అధికారుల నిర్లక్ష్యం?

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 19/ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాలోని చుంచుపల్లి మండలంలో బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. సింగరేణి కార్మిక ప్రాంతాలైన రామవరం, త్రీ ఇంక్లైన్, 14 నెంబర్, ధన్బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, వెనగడప వంటి అనేక ప్రాంతాల్లో అనుమతి లేని ఈ బెల్ట్ షాపులు నిరాటంకంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా, వీటిని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు తీవ్రమవుతున్నాయి.మరింత ఆందోళన కలిగించే విషయమేమిటంటే, కొన్ని చోట్ల పాఠశాలలకు అతి సమీపంలోనే ఈ బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమైన ఈ పరిస్థితిని చూస్తూ కూడా ఎక్సైజ్ అధికారులు కళ్లు మూసుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఉదయం 5 గంటల నుంచే తెరుచుకునే ఈ బెల్ట్ షాపులు, రాత్రి ఎంత పొద్దుపోయినా మద్యం అందుబాటులో ఉంచుతున్నాయి. లైసెన్స్ పొందిన దుకాణాలకు ఉన్న సమయ నిబంధనలు వీటికి వర్తించకపోవడంతో, ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం దొరుకుతుందన్న ధీమాతో యువత ఈ దుకాణాలకు బానిసలవుతున్నారు.ఈ బెల్ట్ షాపుల వ్యాపారం వల్ల ముఖ్యంగా యువత చెడు మార్గంలో పయనిస్తోంది. సులభంగా మద్యం లభించడంతో చాలామంది యువకులు మద్యపానానికి అలవాటు పడి, తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. దీంతో కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి, సమాజంలో నేరాలు కూడా పెరిగిపోతున్నాయి.ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని స్పష్టంగా తెలుస్తోంది. నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా నడుస్తున్న ఈ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు, చేష్టలుడిగి చూస్తుండటం తీవ్ర విస్మయాన్ని కలిగిస్తోంది. దీని వెనుక ఏమైనా ప్రమేయాలు ఉన్నాయా అన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఎక్సైజ్ శాఖపై నిఘా పెట్టి, ఈ బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరంగా జరుపుకున్న రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినారుఈ సందర్భంగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కుల గణనను చేసి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్న ఆశయంతో రాహుల్ గాంధీ తెలంగాణలో కులగణనను చేపట్టారని,దాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వం ఇవాళ కులగనన చేస్తామని హామీ ఇచ్చిందని తెలియజేశారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే 4 గడ్డ ఏరియాలో ఐదు ఎకరాల స్థలమునందు స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ కార్మిక శాఖ మంత్రివర్యులు మంజూరు చేయించారని, మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం 12 కోట్ల నిధులను మంజూరు చేశారని, పనులు త్వరలోనే ప్రారంభించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కి కృతజ్ఞతలను తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు లో ఖచ్చితమైన క్రమశిక్షణ తో కూడిన ప్రణాళికలు వేస్తూ అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు నడపడంలో రాహుల్ గాంధీ యొక్క పాత్ర చాలా గొప్పది అని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతను కల్పిస్తూ రాష్ట్ర జిల్లా బూత్ స్థాయిలలో కాంగ్రెస్ కార్యకర్తను కాపాడుకుని రానున్న రోజుల్లో తిరుగులేని శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్దడంలో అగ్రనేత రాహుల్ గాంధీ వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, లాడెన్,మేకల శ్రీను,బొద్దుల ప్రేమ్ సాగర్,బత్తుల వేణు,లచ్చులు, నాగులు, రాజ్ కుమార్,అనిల్, నగేష్,రాజేష్, ప్రకాష్, మీసా కుమార్, సోషల్ మీడియా కుర్మ సురేందర్,భాస్కర్, అనిల్ యూత్ కాంగ్రెస్ రామకృష్ణ, రాంసాయి, మల్లేష్, పసర కొండ కృష్ణ, మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత, శారద, దీప తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లల స్కూలు బస్సు కై మందమారి జీఎం దేవేందర్ కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలలో సిబిఎస్సి స్కూల్లో చదువుకునే కార్మికుల పిల్లల కొరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిఎం దేవేందర్ కి వినతి పత్రం అందజేసినారు గోదావరిఖని, ఎస్ టి పి పి లలో ఏర్పాటు చేసిన యాజమాన్యం మందమరి ఏరియాలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని గత నెలలో కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు అందరూ వచ్చి వినతి పత్రం ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఇప్పటివరకు స్పందించడం లేదని కనీసం ఇప్పుడైనా పాఠశాలలు ప్రారంభమవుతున్నందున తొందరగా కార్మికుల పిల్లల కొరకై స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సీబీఎస్ఈ సిలబస్ కొరకు స్కూల్ ఫీజులతో పాటు స్కూల్ బస్సుల ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నందున ఇప్పటికే అధిక ఆదాయపన్నుతో నష్టపోతున్న విషయాన్ని సానుకూల దృక్పథంతో అర్థం చేసుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న యాజమాన్యం తమ రక్తాన్ని సంస్థ కోసం ధారపోస్తున్న కార్మికుల యొక్క పిల్లల సంక్షేమార్థం ఆలోచించి త్వరగా స్కూలు కోసం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకట్ స్వామి తో పాటు తన్వీర్ హుస్సేన్ ఎండి. షఫీయుద్దీన్ పాల్గొన్నారు

# గట్టు మండలానికి 780 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఉత్తర్వుల పంపిణీ...

- హాజరైన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,- జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ కుమార్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక):






జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం గట్టు మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేదవారి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామాన్ని ఎంచుకొని గతంలోనే ఎక్కువ ఇళ్లు మంజూరు చేయగా,ఈసారి గద్వాల్ నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లలో గట్టు మండలానికే అత్యధికంగా 780 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇల్లు మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు 45 రోజుల్లో పనులు ప్రారంభించి, ఏడాది లోపు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన రూ.5 లక్షలు ప్రభుత్వం విడతలవారీగా విడుదల చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు గుడిసెలో కాకుండా గౌరవంగా స్వంత ఇళ్లలో జీవించాలనే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.మొదటి విడత పూర్తయిన తరువాత అర్హులైన మిగిలిన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు. అంతేకాక, రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వ ఆలోచనల్ని వివరిస్తూ, 'రైతు భరోసా' కింద నాలుగు ఎకరాలపైనా ఇప్పటివరకు 140 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.గట్టు మండలంలో విద్యా రంగంలో జరిగిన మార్పు ప్రశంసనీయమని, గతంలో అక్షరాస్యత లోపించిన ఈ ప్రాంతం ఇప్పుడు మెడికల్, ఇంజనీరింగ్ తదితర రంగాల్లో విద్యార్థుల విజయాలతో ముందంజ వేస్తోందని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు ఉన్నాయన్న విషయాన్ని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై శ్రద్ధ చూపాలని సూచించారు.గట్టు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమో హన్ రెడ్డి మాట్లాడు తూ,గట్టు మండల అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 780 ఇళ్లు గట్టు మండలానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, ఎంపీడీఓ చెన్నయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

జి ఎహె ఎస్ సిరిపురం నందు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు నిర్మాణం కొరకు తల్లిదండ్రులు సమావేశం ను ఎహె యం. మురళి మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ గ్ చుంచు. రామకృష్ణ గారు, గౌరవ మధిర మండల యం ఇ ఓ వై. ప్రభాకర్ ముఖ్య అతిథులు గా హాజరై స్కూల్ ఏర్పాటు విధి,విధానాలను స్పష్టంగా వివరించడం జరిగింది. జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టు గా సిరిపురం లో ఈ పాఠశాల ను ఏర్పాటు చేస్తున్నందున గ్రామస్తులు సహకరించాలని తెలియచేశారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు రాజకీయ నాయకులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.గ్రామస్తుల నుండి సలహాలను కమిటీ ఎంపిక కు తీసుకోవడం జరిగింది.. అడ్వైజరీ కమిటీ 30 మంది తో మరియు తల్లుల కమిటీ 10 మంది తో 2 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం సీ ఆర్ పీ కె బాబురావు కో - ఆర్డినేట్ చేయడం జరిగింది.ఏకగ్రీవం గా ఎంపికైన కమిటీ సభ్యులను అధికారులు అభినందించడం జరిగింది.అలాగే ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక కావడానికి సహకరించినందుకు గ్రామస్తులు కు ధన్యవాదాలు తెలియచేశారు.



# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలంలోని అరులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం యూనిట్లు మంజూరు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగామండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు ఇందిరమ్మ కమిటీల పేరుతో లబ్ధిదారుల ఎంపిక చేయడం ఏంటని ఇరుగు జానేసు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు మొదట విడతలో నివాసగృహాలు లేకుండా కిరాయి ఇంట్లో ఉంటున్న పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇందిరమ్మ కమిటీ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు అనుకూలంగా వారినే లబ్ధిదారుల జాబితాలో చోటు కల్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు ఇటువంటివి ఏమీ లేకుండా కులము చూడకుండా మతం చూడకుండా పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికి లబ్ధిసేకూర్చాలని ఈ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఇలాంటి వాటిపై తక్షణమే స్పందించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాస రుణాలు మంజూరు చేయాలని ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ముగ్గురు మంత్రులకి విజ్ఞప్తి చేస్తున్నాం.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

– కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సభ్యులు...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనాయకులు పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ మాట్లాడుతూ.. దేశానికీ విశ్వాసనీయత కలిగిన ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాటం చేసిన నిజమైన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అనంతరం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఖయ్యూం సద్దాం,సుకన్య, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,ధరూర్ రవి, డి.ఆర్.శ్రీధర్,పాతపాలెం ఆనంద్ గౌడ్లు ఉన్నారు.



# రాజరెడ్డికి ఘనసన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన కోరుట్ల పట్టణానికి చెందిన నేటి ఉదయం తెలుగు డిజిటల్ దినపత్రిక ఎడిటర్ బలిజ రాజరెడ్డిని పలువురు ప్రజా ప్రతినిధులు విశ్రాంతి ఉద్యోగులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య ,వన తలుపుల మురళి, ప్రకాష్, ఉయ్యాల శోభన్ ,సామల వేణుగోపాల్, బద్ది మురళి, కల్లూరి దేవయ్య, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, గాడేల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని అమ్రాబాద్ వినూత్ననిరసనతోబీజేపీదృష్టిఆకర్షణ


నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అభివృద్ధికి దూరంగా ఉన్న అమ్రాబాద్ మండల కేంద్రంలో, ప్రధాన రహదారుల నిర్మాణం కోసం బీజేపీ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు హెూమం చేయాలని ప్రయత్నించగా, పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, "దశాబ్దాలుగా అమ్రాబాద్ అభివృద్ధికి నోచుకోలేదు. మా నిరసన కార్యక్రమం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ప్రయత్నించాం. కానీ పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమైంది. అభివృద్ధిని నిర్బంధాలతో అడ్డుకోవడం సరైంది కాదు," అని వ్యాఖ్యానించారు. అమ్రాబాద్ ప్రజలకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమ్రాబాద్‌కు సరైన రహదారి సౌకర్యాలు కల్పించాలి," అని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గోలి రాజు, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగిడి పాల అనిల్, నోముల శంకర్ గౌడ్, నోముల పరమేష్ గౌడ్, మాధగోని సతీష్ కుమార్ గౌడ్, ఎర్రగిన్నెల వెంకటేష్ చారి, జంపుల క్రాంతి, నోముల రమేష్ గౌడ్, రాసమెల్ల సాయి శంకర్, సందీప్ యాదవ్, ఉప్పల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురువారం శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు.

వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్. భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించిన ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, మరియు ట్రస్ట్ సభ్యులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 19 :









మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం దేవాలయంలో జేష్ఠ బహుళ అష్టమి తదుపరి నవమి గురువారం పురస్కరించుకొని శ్రీ గురు పీఠం గూడూర్ లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురుదేవులు ఆశీస్సులు పొందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,శ్రీ గురుపిఠంలో జరిగే ప్రతి గురువారం రోజున అన్నప్రసాదంనకు సరిపోయే బియ్యాన్ని శాశ్వతంగా వారి అమ్మానాన్నల పేరు మీద ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి బిక్షపతి వచ్చే పౌర్ణమి రోజు బిక్షపతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్ వారి దంపతులు అన్న ప్రసాదం చేయడానికి ముందుకు వచ్చారు. అదేవిధంగా శ్రీ శెట్టిపల్లి బిక్షపతి శ్రీమతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్ మరియు శ్రీనివాస్ గౌడ్ లో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తులు విరాళాలు సమర్పించే ఒక్కొక్కటి 9500 విలువగల హుండీలను బహుకరించారు. శ్రీ కొడకంచి సుదర్శన్ గౌడ్ దంపతులకు, శ్రీ శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ మరియు శ్రీమతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు అంజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్ దంపతులకు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరుల మరియు శ్రీ పిరిడి సాయిబాబా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు లభించాలని ఆ గురుదేవులను శ్రీ గురు పీఠం చాచబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు ప్రార్థిస్తున్నారు. వారందరినీ శ్రీ సాయి సమక్షంలో ఉచితపూర్వకంగా శాలువతో మెమెంటులతో సత్కరించబడినది. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం దేవాలయ సేవా సభ్యులు కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్


ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా గురువారం అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో %ట్ట్రజూం:̸̸/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర స్త్రశీజ.ఱఅ% లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా పిల్లుట్ల లింగయ్య నియామకం.

నియామక పత్రం అందజేసిన పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ పిల్లలు మర్రి వెంకటేశ్వర్లు హుజూర్ నగర్ ప్రజా గొంతుక న్యూస్ జూన్ 19




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ పిల్లలు మర్రి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ల మర్యాపురానికి చెందిన పిల్లుట్ల లింగయ్యను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలను ఏకం చేసి వారిని రాజకీయంగా ఎదుగుదలకు ప్రోత్సహించి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ గ్రామాన మండల స్థాయిలో మరియు నియోజకవర్గ స్థాయిలో అన్ని ఎలక్షన్లలో పోటీ చేసేలా సిద్ధం చేయాలని ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం దక్కిన కృషి చేయాలని పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని కోరారు అనంతరం పిల్లుట్ల లింగయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారి మల్లికార్జున్ మరియు పార్టీ నాయకులకు పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు పిల్లలు మర్రి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోరాణించాలి

ప్రొఫెసర్: జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు మండల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంచెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు,ముఖ్య అతిథులు మండల తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి పాల్గొన్నారు. తర్వాత గెలుపొందిన విద్యార్థులకు తన చేతుల మీదగా బహుమతులు మరియు టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, పెన్సిల్స్,యూనిఫామ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, మండల గిరిదావరి ఖాజా,కోస్గి,అమృతయ్య గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు, కొండ నీలయ్య మండల కాంగ్రెస్ నాయకులు,కొండ అంజి బీజేపీ మండల ఉపాధ్యక్షులు,కొండ గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్స్ అనిత,సప్న,కమల,శ్రీనివాస్,సాయిలు,రికార్డు అసిస్టెంట్ లక్ష్మయ్య,విఆర్ఏ శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,దస్తయ్య,స్కావెంజర్ బాలయ్య మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# భూభారతి రెవెన్యూ సదస్సు.

హాజరైన జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ నర్సాపూర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 19:


మెదక్ జిల్లా. శివంపేట మండలం,నవపేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సును మండల తహసీల్దార్ కమలాద్రి, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, శివంపేట మండల డిప్యూటీ తహసిల్దార్ షఫియోద్దీన్, ఆర్ఐ. కిషన్ , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని రైతులు ఇచ్చిన భూ సమస్యల ఫిర్యాదులను, తీసుకోవడం జరిగింది. అలాగే రైతుల భూ సమస్యల పరిష్కారానికై భూభారతి రెవెన్యూ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని మండల తహసిల్దార్ కమలాద్రి రైతులను తెలపడం జరిగింది. గ్రామంలోని లావన్ పట్టా భూముల సమస్యల గురించి జిల్లా అడిషనల్ కలెక్టర్, మరియు ఆర్డీవో, తహసిల్దార్ తో లావన్ పట్ట పట్టాభూమి గురించి చర్చించడం జరిగింది. గ్రామంలో 1230 ఎకరాల 33 గుంటల విస్తీర్ణం గల భూమి కలిగిన రైతులు ఉన్నారన్నారు. తప్పకుండా రైతుల అందరికీ న్యాయం చేస్తామని అధికారులు చెప్పడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# శ్రీ మండల రాజేశ్వరరావుకు సన్మానం.

శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం దేవాలయమునకు శ్రీ సాయి తత్వ ప్రచారకులు శ్రీ మండల రాజేశ్వరరావు గారు వరంగల్ స్థానికులు శ్రీ గురు పీఠం స్థాపించిన శ్రీ దత్తాత్రేయ మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకొని గురువారం సందర్భం గా శ్రీ గురు పీఠంలోని దేవాలయాలను సందర్శించి సాయిబాబా మధ్యాహ్న హారతిలో పాల్గొని శ్రీ షిరిడి సాయి మందిరంలో సత్సంగ్ నిర్వహించి ఎంతో ఉత్సాహాన్ని నింపారు. వారు నిరంతరము సాయి నామస్మరణ చేస్తూ సాయిని స్వయంగా దర్శించుకున్న గొప్ప సాయి ఉపాసకులువారి గురించి తెలుసుకొని, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున శాలువాతో సత్కరించిన చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట మెమొంటోను బహూకరించడమైనది. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, వారందరూ, సుఖ సంతోషాలతో, సాయి సేవలో మరెన్నో సేవలు మన గురు పీఠంలో కూడా అందించాలని కోరుతూ అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, మరియు ఆలయ సేవ సభ్యులు, భక్తుల ప్రజలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్, జూన్ 19/ ప్రపంచ




సికెల్ సెల్ దినోత్సవం సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామవరంలోని యూపీహెచ్‌సి (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) ఆధ్వర్యంలో ప్రజలకు సికెల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పించేందుకు ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజలు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం యూపీహెచ్‌సి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ఈ. రాము సికెల్ సెల్ వ్యాధి గురించి ప్రజలకు వివరంగా వివరించారు. సికెల్ సెల్ అనీమియా అనేది ఒక వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, ఇందులో ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారిపోయి, శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేయడంలో ఆటంకాలు కలిగిస్తాయని ఆయన తెలిపారు.ఈ వ్యాధి లక్షణాలు, దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ముందు జాగ్రత్త చర్యలు, మరియు అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతుల గురించి వివరించారు. తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమించే ఈ వ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించి, వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఈ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రాము సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సికెల్ సెల్ వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలు తొలగిపోయి, సరైన సమాచారం అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ రాము, నర్సింగ్ ఆఫీసర్ బి శంకరమ్మ, సి ఓ వి శ్రీనివాసరావు ,ఫార్మసీ ఆఫీసర్ బి దిలీప్, లాబ్ టెక్నీషియన్ స్పందన ,మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి

ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్ శ్రీకాంత్
ఎన్నో రోజుల నుండి పెద్దపులి నాగారం గ్రామంలో.. కరెంటు సమస్య
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... ఏడ వార్డు ఆరోవ వార్డు మధ్యలో మూడు స్తంభాలకు గాను గత మూడు సంవత్సరాల నుండి సమస్య ఉందని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి దృష్టికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించిన ఏ ఈ చక్రపాణి తన సిబ్బందితో... ఒకరోజు ముందు లైన్ మెన్ శ్రీనివాస్ ని మరియు బిల్ కలెక్టర్ వెంకటేష్ ని పంపించి అక్కడ ఉన్న సమస్యను గమనించి వెంటనే జూన్ 19 2025 గురువారం రోజున ఆ యొక్క సమస్యకు విముక్తి కల్పించడం జరిగింది వెంటనే స్పందించి కరెంటు సమస్యను తీర్చినందుకు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది మరియు బస్తివాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది



# కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం పనిచేస్తుంది

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
జావేద్ బేగ్ ఆధ్వర్యంలో అన్నదానంప్రజా గొంతుక న్యూస్, (జూన్ 19)సూర్యాపేట:

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధి సామాజిక న్యాయం కోసం పాటుపడే నాయకులని, కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు రాహుల్ గాంధీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టారని ఆయన అన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను మతాలు వారిగా కులాల వారిగా విభజించి పరిపాలిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల ఐకమత్యం కోసం పాటుపడుతుందని, దేశ సమగ్రతను కాపాడడానికి సెక్యులర్ విధానాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజద్ ఆలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజి కౌన్సిలర్ పోలగాని బాలు గౌడ్ , జాఫర్ బేగ్, సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు

మహేశ్వరం మండంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి
విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని కర్షకులు నమ్మొద్దు: కెఎల్‌ఆర్
వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డి.
ప్రజాగొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్న దృష్టికి తీసుకురావటంతో... వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్‌ఆర్.అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు.మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్‌ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు.రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు.విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పండ్ల పంపిణీ
ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 19)సూర్యా పేట ప్రతినిధి:




కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భావి భారత ప్రధాని, ఏఐ సి సి నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని గురువారం గాయత్రి నర్సింగ్ హోమ్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపి మాట్లాడారు.రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడోయాత్ర చేసి దేశంలో ఉన్న ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారని అన్నారు. దేశంలో కులగణన ద్వారానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజానీకి న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారని చెప్పారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలి రిజర్వేషన్ కల్పించొద్దని, ధోరణితో వ్యవహరించడంతో 64 ఎంపీ సీట్లను కోల్పోయిందని, రాహుల్ గాంధీ జోడయాత్ర చేపట్టడం ద్వారా 50 నుంచి కాంగ్రెస్ పార్టీకి 100 ఎంపీ సీట్లు పెరిగాయని అన్నారు. బిజెపి కులాలకు వ్యతిరేకమని మండల కమిషన్ కల్పించిన ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు బిజెపి వ్యతిరేకించి ఆనాటి వీపీ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీలకు సామాజిక న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ సూచన మేరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్సీలకు, మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం ప్రాతిపదికన పదవులు కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే సామాజిక న్యాయమని దేశవ్యాప్తంగా ఎన్నో జాతీయ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోని చేపట్టారని గుర్తు చేశారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రధాన మంత్రులుగా ఉండి దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. రాబోయే కాలంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఊరగాయత్రి, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# లోటస్ ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 19

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణము అశోక్ నగర్ లో నూతనంగా ప్రారంబించబడిన డాక్టర్. కె.ఎన్.ఆర్ లోటస్ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్. ఆడావత నాగేశ్వర రావు నాయక్ ,మాజీ ఎమ్మెల్యే కి హాస్పిటల్ లోని అన్నీ విభాగాలను చూపించారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వారి వెంట జేరిపోతుల రాములు గౌడ్, ఎండి. షోయబ్, చింటూ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతులకు పెట్టుబడి భరోసా..

-?140.07 కోట్లు నేరుగా ఖాతాల్లోకి జమ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక):



రైతు భరోసా పథకం వల్ల పెట్టుబడి భారం తగ్గి రైతులు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద,వానాకాలం సాగు ప్రారంభానికి ముందే జోగులాంబ గద్వాల జిల్లాలోని చిన్న,సన్నకారు రైతుల ఖాతాల్లో నేరుగా పెట్టుబడి సాయం జమ చేసిందని తెలిపారు.ఈరోజు గురువారం సాయంత్రం వరకు నాలుగు ఎకరాల లోపు భూమి కలిగిన 1,35,024 మంది రైతులకు 140 కోట్లు 7 లక్షల 76 వేల 525 రూపాయలు సాయం అందించబడిందని తెలిపారు.ఈ నిధులు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ కావడం వల్ల వారు ఎలాంటి ఆలస్యం లేకుండా విత్తనాలు, ఎరువులు,కూలీల ఖర్చులు మొదలైన అవసరాలను తీర్చుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. రైతుల బ్యాంక్ ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేయడం,వారి భూ వివరాలను అనుసరించి అర్హత గలవారికి నిధులను విడుదల చేయడం వంటి ప్రక్రియలు సమర్థంగా నిర్వహించబడినట్లు తెలిపారు.మిగిలిన రైతుల ఖాతాల్లోనూ త్వరలోనే నిధులు జమ చేయబడతాయన్నారు.రైతు భరోసా పథకం వల్ల పెట్టుబడి భారం తగ్గి రైతులు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం రైతులకు కేవలం ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా స్థిరత్వాన్ని ఇస్తోందని,ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని కలెక్టర్ తెలిపారు. విత్తనాలు వేసే ముందే సాయం అందడం వల్ల రైతులు అప్పుల ఊబిలో పడకుండా సాగు చేసే అవకాశం లభిస్తుందని,ఇది వ్యవసాయ ఉత్పాదకతను మరింత పెంపొందించగలదని అన్నారు.ప్రతి ఎకరాకు మద్దతుగా ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు. ఇది కేవలం నిధుల పంపిణీ మాత్రమే కాదు %–% రైతన్నలపై ప్రభుత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనం," అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పుస్తక పఠనం పై పట్టు సాధించేలా కృషి చేయాలి

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విషయ పరిజ్ఞానాన్ని అందించేందుకు తరగతి గదిలో విద్యార్థులు పాఠాలను వినడం, నోట్స్ రాయడమే కాకుండా విద్యార్థుల్లో పఠనా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు పుస్తక పఠనాన్ని విరివిగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. గురువారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల్లోని తంగిళ్ళపల్లి, దేవుని తిరుమలాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డీఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి సమాజంలో అవసరమయ్యే పరిజ్ఞానాన్ని అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ సూచించారు. కేవలం ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినడం, నోట్స్ రాయడమే కాకుండా ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు బొమ్మలను చూపించడం, మాట్లాడించడంతో పాటు నీతి కథలు, నైతిక విలువలు బోధించడంపై ఆసక్తి కలిగించేలా బోధన కొనసాగించడం అత్యంత కీలకమని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట జిల్లా బాలిక విద్య అభివృద్ధి అధికారిని శోభారాణి ఉన్నారు.

# ప్రతి ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, (జూన్19) సూర్యాపేట:



ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులకు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు గోల్డెన్ బాయ్స్ ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి లక్ష రూపాయలు, రెండవ ర్యాంక్ సాధించి న విద్యార్థికి 50,వేల రూపాయలను- మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 20 వేల రూపాయల నగదు బహుమతి ప్రధానం చేసిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నోట్ బుక్స్ యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనము సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అత్యంత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో భోధన అందిస్తున్నారని కాబట్టి పేదలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అన్ని రకాల సౌకర్యాలను పొందాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2024 25 సంవత్సరంలో సూర్యాపేట జెడ్ పి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరిక్షలలో అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బాయ్స్ సభ్యులు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ గోలి పద్మ పాల్గొన్నారు. పాఠశాలలో హింది ఉపాధ్యాయులుగా పనిచేసిన సుగుణ జ్ఞాపకార్థం వారి కుమారులు సంతోష్ ,సహకార్ సజీవ్ చేతుల మీదుగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని మహాలక్ష్మికి లక్ష రూపాయల నగదు ప్రశంస పత్రం అందజేశారు.రెండవ ర్యాంక్ విద్యార్థిని సిరి ప్రియ కు 50 వేల రూపాయలను నంద్యాల రవీందర్ రెడ్డి, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థిని కోమలి కి 20,వేల రూపాయ లను కొప్పుల రవీందర్ రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు, ప్రసంశా పత్రం ఆందజేశారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ షూ లను తమ స్వంత ఖర్చులతో అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

-కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలంగాణ ఉద్యమకారులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట,2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహానుభావులు ప్రాతినిధ్యం వహించారు.రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు.ఇదే నియోజకవర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అందుకు అనుగుణంగా రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు డిమాండ్ చేశారు.

# పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక జూన్ 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ పెట్రోల్ బంక్ ద్వారా జగన్నాధపురం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సులభంగా పెట్రోల్ డీజిల్ అందుబాటులో కి వస్తుందన్నారు.రైతులు వాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేసి వారి మన్ననలు పొందాలన్నారు.గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయమని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రక్తదానం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ కొత్తపేట చౌరస్తాలోని ఎన్ఎస్ యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధానమంత్రి, ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత శ్రీరాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదానం కార్యక్రమం పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మండల విద్యాధికారికి వినతి పత్రం అందించిన పాత్రికేయులు

ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న పాత్రికేయుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారికి ఉచిత విద్యను అందించాలన్న ఆదేశాలను జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేయడంతో గురువారం కంగ్టి మండల విద్యాధికారి ఎండి రహీముద్దీన్,ను పాత్రికేయ మిత్రులు వినతి పత్రంతోపాటు జిల్లా విద్యాధికారి జారీచేసిన సర్కులేట్ పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి ఆదేశాల అనుగుణంగా ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్యను అందించే దిశగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి ఆదేశాలను జారీ చేస్తామని అన్నారు. పాత్రికేయ మిత్రులు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న తమ పిల్లల ఆధార్ కార్డ్,తమ పత్రిక ఐడి కార్డ్, ఏ పాఠశాలలో చదువుతున్న వివరాలను ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రావు,రామ్ రెడ్డి, రమేష్,సంతోష్ రెడ్డి,విజయ్ కుమార్, సంగ్రామ్,సల్మాన్,జలీల్ రుస్తుం,నాగప్ప, చంద్రకాంత్,ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025



## దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదే: కెఎల్ఆర్

తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో వేడుకలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో..దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేఎల్ఆర్ సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ అన్నారు.కాంగ్రెస్, రాహుల్ గాంధీతోనే దేశానికి సామాజిక న్యాయం అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జైకాంగ్రెస్, జైరాహుల్, జైరేవంత్, జైకేఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు.



## రాహుల్‌గాంధీజన్మదిన సందర్భంగా .. నోట్ బుక్స్ పెన్సు పంపిణీ

రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నోటుబుక్లు, పెన్నుల పంపిణీ:రాజు గొల్లూరి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేసి విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్,తిరుపతి రెడ్డి,రావుఫ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్,ఏర్పుల శ్రీశైలం,నర్రా శేఖర్,నాగేందర్ నాయక్,రవి నాయక్ భాస్కర్ నాయక్,రవీందర్ నాయక్,రాజు నాయక్,గుత్తి శ్రీను మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 19)సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని పార్టీ బ్లాస్ట్ మినీ థియేటర్ లో అమెరికన్ బాప్టిస్ట్ మిషన్(ఏబియం) ప్రాథమిక పాఠశాలలో 1984-1989 బ్యాచ్‌కి చెందిన 1వ తరగతి నుండి ఐదవ తరగతి చదివిన విద్యార్థులు 36 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా కాలం గడిపారు.36 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు.ఎవరికి ఎలాంటి బాధలు వచ్చిన అందరం పాలు పంచుకుంటామన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు సుధాకర్, జయప్రద మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తుంచుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గంగాధర్, రంజిత్, ప్రభాకర్, ముక్తర్ బాబా,హకాని, మల్సూర్, ప్రశాంత్, రాజు, మల్లేశ్వరి, అనిత, పావని, నాగమణి,రేణుక,బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అంటే 140 కోట్ల ప్రజలు నమ్మకం

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోనవతరం కోరుతున్న నాయకత్వం,, 140 కోట్ల ప్రజల నమ్మకం,, సమైక్య భారత స్వాప్నికుడు.. రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు..మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ఈరోజు మహేశ్వరం గ్రామం లో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాహుల్ గాంధీ కి జన్మదిన సందర్భంగా స్కూల్లో చిన్న పిల్లలకు బుక్కులు పంపిణీ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలోమహేశ్వరం మండలం ఎస్టీసీఎల్ మాజీ రాజు నాయక్,పాండు నాయక్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు స్కూల్ హెడ్మాస్టర్ మరియు స్కూల్ టీచర్లుపాల్గొనడం జరిగింది

## సింగరేణి కొత్తగూడెం రీజియన్‌లో గనుల భద్రతపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 19 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఈరోజు ఇల్లందు క్లబ్‌లో గనులలో భద్రతపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, టి.ఆర్. కన్నన్ ఆదేశానుసారం, గనులలో ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా ఈ ఇంటరాక్టివ్ సెషన్ ఏర్పాటు చేశారు.కొత్తగూడెం రీజియన్‌లోని (కొత్తగూడెం ఏరియా, మణుగూరు ఏరియా, ఇల్లందు ఏరియా) అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు. గనులలో భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను సమీక్షించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా స్థితిపై సమీక్ష, మరియు సూచనలు ఇచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది.సదస్సు ప్రారంభానికి ముందు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బృంద సభ్యులను సింగరేణి అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ బృందం భద్రతపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు, అధికారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అశోక్ కుమార్, ఆనంద్ వేల్, సనత్ కుమార్, దిలీప్ కుమార్, కమలేష్ కుమార్ వర్మలతో పాటు సింగరేణి సంస్థకు చెందిన ఉన్నతాధికారులు %-% జీఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, జీఎం మణుగూరు ఏరియా డి. రామచందర్, జీఎం ఇల్లందు ఏరియా వి. కృష్ణయ్య, జీఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, జీఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జీఎం (ఈ%డ%ఎం) ఓసిపీస్ డివిఎస్ సూర్యనారాయణ, జీఎం (ఈ%డ%ఎం) యుజి మైన్స్ రఘురాం రెడ్డి, జీఎం (ఈ%డ%ఎం) వర్క్‌షాప్స్ ఫ్రెజరాల్డ్, జీఎం (ఈ%డ%ఎం) సిహెచ్ పి తిరుమల రావు, జీఎం (ఈ%డ%ఎం) సెంట్రల్ వర్క్‌షాప్ ఎన్. దామోదర్ రావు మరియు కొత్తగూడెం రీజియన్‌లోని అన్ని మైన్స్ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సు సింగరేణిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## జెల్ పల్లిలో భార్య ఇద్దరు పిల్లలు అదృశ్యం

భార్యపై చేయి చేసుకున్న భర్త జల్‌పల్లి ఎన్‌క్లేవ్ లో కుటుంబ కలహం.. భార్య ఇద్దరు పిల్లలతో అదృశ్యం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో ఘటన19.06.2025 ఉదయం 10:00 గంటలకు,జాతవత్ వెంకటేష్ %వా/శీ% రాంజీ, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి:డ్రైవర్,నిత్య ఎన్‌క్లేవ్,జల్‌పల్లి,రంగారెడ్డి జిల్లా పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాలు ప్రకారం ఫిర్యాదుదారుడు తన భార్య మరియు ఇద్దరు పిల్లలతో కలిసి గత 6 సంవత్సరాలుగా జల్‌పల్లిలో నివసిస్తున్నాడు.17.06.2025 సాయంత్రం సుమారు 7:00 గంటలకు, ఫిర్యాదుదారుడు మరియు అతని భార్య మధ్య వైవాహిక వివాదం ఏర్పడింది,దాంతో రాత్రి గొడవలో అతను ఆమెను కొట్టినట్లు పేర్కొన్నారు.అనంతరం,అతను పనికి వెళ్ళిపోయాడు.18.06.2025 ఉదయం 06:00 గంటలకు విధుల నుండి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు,అతని భార్య పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు గమనించగా,అప్పటి నుండి ఆమె తిరిగి రాలేదని పేర్కొన్నారు.చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆమె ఎక్కడ కనిపించలేదని తెలిపారు.తప్పిపోయిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:భార్య: ముఖం: ఓవల్,రంగు: ఫెయిర్, ఎత్తు: 5 అడుగులు 2 అంగుళాలు.ముదటి కుమారుడు సుశాంత్:ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు 8 అంగుళాలు.చిన్న కుమారుడు శ్రీశాంత్: ముఖం: ఓవల్, రంగు: ఫెయిర్, ఎత్తు: 3 అడుగులు.ఫిర్యాదుదారుడు,అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 19 (ప్రజాగొంతుక) :



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకులు, రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో కేక్ కట్ చేసి చందానగర్ జిహెచ్ఎంసీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, భారతదేశపు కీర్తిని నలుమూలల చాటి చెప్పిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ మనవడిగా, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశాన్ని ఐటి రంగంలో ఎంతో అభివృద్ధి చేసిన నేత రాజీవ్ గాంధీ బిడ్డగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం దేశానికి చేసిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులే కాదు నేటి తరం నాయకులకు కూడా స్ఫూర్తిదాయకం అని తెలిపారు. తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా రేవంతన్న నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, కార్డినేటర్ రఘునందహన్ రెడ్డి, మరబోయిన అనిల్ కుమార్ యాదవ్,రఘుపతి రెడ్డి,వీరేందర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు అలీ,మరెలా శ్రీనివాస్,బాప్పక యాదగిరి,విద్య కల్పన ఏకాంత్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి, డివిజన్ అధ్యక్షులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,డిసిసి నాయకులు,సేవాదళ్ నాయకులు మహిళలు,యువకులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నూతనంగా నియమితులైన జలమండలి అధికారులు ...

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 19 (ప్రజాగొంతుక) :

జలమండలి విభాగంలో మాదాపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ కృష్ణ, హఫీజ్పేట్ డివిజన్ జీఎం శ్రీనివాస్ రెడ్డి, కూకట్పల్లి డివిజన్ జీఎం హరి కృష్ణ నూతనంగా నియమితులైన సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కొత్త బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. జిహెచ్ఎంసీ, జలమండలి ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ అధికారులు సమన్వయంత కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడలని, ప్రజలకు మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు ను అందించేలా చూడలని, ఎక్కడ మంచి నీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చూడలని, నిరంతరం మంచి నీటి ని అందించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎంలు శరత్ రెడ్డి, అమీరుద్దీన్ నాగప్రియ, నరేందర్ రెడ్డి, మేనేజర్లు శ్రీహరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రభుత్వ ఆసుపత్రిలో బయట మందులు, పరీక్షలు రాయవద్దు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియా నియంత్రణ పై తీసుకునే చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కుని ఉండటం నువ్వంటే అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా నియంత్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఒకరికి ఆరోగ్యం పాడైతే మిగిలిన పిల్లలకు కూడా త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, వైజాగ్ అధికారులు వారి పరిధిలో ఉన్న హాస్టల్స్ ను రెగ్యులర్ గా విజిట్ చేయాలని అన్నారు.ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు బయట మందులు, పరీక్షలు రాయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రామగుండం ప్రాంతంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని అన్నారు. క్రిటికల్ కేసులనం గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే ద్వారా షుగర్ బిపి ఉన్న ప్రజలను గుర్తించి వారికి ప్రతినెల మందులు అందించాలని, డయాబెటిస్ ను తేలికగా తీసుకుంటే వచ్చే నష్టాలను ప్రజలకు వివరించాలని అన్నారు. టీబి పేషెంట్ లకు ప్రతి నెలా మందులు, పౌష్టికాహారం కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా కిట్ లను అందించాలని అన్నారు. జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రులలో అనుమతులు లేకుండా వైద్యులు, నర్సు, ఏఎన్ఎం గైర్హాజరు కావడానికి వీలు లేదని అన్నారు. విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 19 (ప్రజాగొంతుక) :



దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ(27)గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సుష్మ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మానవత్వం నిండిన ఉదాహరణ మతిస్థిమితంకోల్పోయినయువకుడికిసహాయంచేసినశిశుసంక్షేమ శాఖ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 19







బీహార్కు చెందిన మతిస్థిమితం కోల్పోయిన యువకుడు నల్గొండ రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనాధవలె తిరుగుతుండగా, నల్గొండ రైల్వే పోలీసుల దృష్టికి వచ్చారు. తన స్థితి గమనించిన పోలీసులు వెంటనే స్పందించి, ఈ విషయాన్ని శిశు సంక్షేమ శాఖ అధికారులకు తెలియజేశారు.విషయాన్ని తెలుసుకున్న వెంటనే శిశు సంక్షేమ శాఖ సిబ్బంది బాధ్యతగా స్పందిస్తూ, యువకుడిని సురక్షితంగా తమ సంరక్షణలోకి తీసుకుని ఆసుపత్రిలో చికిత్స అందించి అతని పుట్టిన నివాసం, కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడానికి పటిష్ఠంగా ప్రయత్నించారు. అనేక ప్రయత్నాల తర్వాత బీహార్ రాష్ట్రంలో ఉన్న అతని కుటుంబాన్ని గుర్తించి, వారికి సమాచారం అందించారు.ఈ ప్రక్రియలో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి సహాయ సహకారాలు అందించారు. చివరకు యువకుడి కుటుంబ సభ్యులు బీహార్ నుండి నల్గొండకు వచ్చి నల్గొండ రైల్వే పోలీస్ స్టేషన్ నందు మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది.ఈ ఘటన మానవతా విలువలు ఇంకా మన సమాజంలో నిలిచివున్నాయనే దానికి జీవంత సాక్ష్యంగా నిలిచింది. ప్రభుత్వ శాఖల సమన్వయం, పోలీసులు, సామాజిక కార్యకర్తల సేవా మనోభావం, సహాయసిద్ధత వలన ఓ కుటుంబం మళ్లీ కలిసింది. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ మునగాల నాగిరెడ్డి, సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజలు పెద్ద ఎత్తున యోగా దినోత్సవంలో పాల్గోన్నాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న ఉదయం 7.30 గంటలకు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కూనారం రోడ్డు లోని ఆర్.కే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత, మహిళలు, ఉద్యోగులు, కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రక్తహీనతను నివారిద్దాం

జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్...
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్










రక్తహీనత నివారణకు అందరూ కృషి చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. సికిల్ సెల్ నివారణకు పెళ్లికి ముందు ఇరువురు హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫోరోసిస్ రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు.. టిహబ్ లో అందుబాటులో ఉందని ఇది ఉచితంగా చేస్తారని అన్నారు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు..క్షయ నివారణకు కృషి చేయాలి క్షయ వ్యాధి నివారణకు కొరకు టీబి ఛాంపియన్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్, హెచ్ ఈ ఓ సాగర్ రావు, సూపర్వైజర్లు ఇల్లెందుల శ్రీనివాస్, ఉమారాణి, స్టేట్ లీడ్ పురుషోత్తం, డిస్టిక్ లీడ్ రవి, అనిల్, మెట్పల్లి టి పి ఎస్ టి ఎస్ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఏఎన్ఎంఎస్ విజయలక్ష్మి, ప్రశాంతి కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కాసర్ల నర్సిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కాసర్ల నర్సిరెడ్డి రెడ్డి ఇటీవల మృతి చెందగా లక్కారం లోని వారి స్వగృహానికి వెళ్లి కాసర్ల నర్సిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ కొయ్యడ సైదులు,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,బాబా షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి బస్ డిపో ఇంచార్జ్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన నలపరాజు స్వామి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, సర్వేల్ గ్రామ ప్రజలు మరియు చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల దృష్ట్యా దూరపు ప్రయాణం చేసే విద్యార్థులకు అలాగే నిత్యం బ్రతుకు తెరువు కోసం చౌటుప్పల్ ఆ పైన గ్రామాలకు వెళ్లే వారికి మరియు దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల అందులో చదివే విద్యార్థి తల్లి తండ్రుల రాక పోకల బస్ సౌకర్యం సమయానికి లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు.కావున తక్షణమే పాత పద్దతిలోనే బస్ సౌకర్యం కల్పించి రాత్రి సమయంలో సర్వేల్ గ్రామంలోనే ఉండే విధంగా అవకాశం కల్పించాలని డిపో ఇంచార్జ్ కి వినతి పత్రం అందజేసిన ప్రముఖ వ్యాపార వేత్త నలపరాజు స్వామి వారితో పాటు నలపరాజు చంద్ర శేఖర్,నలపరాజు రమేష్,సామ మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ప్రపంచానికి పెనుముప్పు...

–యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ధర్నా నిర్వహించిన వామపక్షాలు
పాలస్తీనా గాజా ఇరాన్ దేశాలపై అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హోమాన్ని ఆపాలి,
– సిపిఐ జిల్లా కార్యదర్శిబి. ఆంజనేయులు డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (ప్రజా గొంతుక):



వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడుతూ.. గత 20 నెలలుగా పాలస్తీనా గాజాపై, పది రోజులుగా ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధ దౌర్జన్య ఖాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాలస్తీనా యుద్ధంలో 50 వేల మంది మరణించారని లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులు అయ్యారని ఆ వేదన వ్యక్తం చేశారు. గాజా మొత్తం సర్వనాశనం అయ్యిందని లక్షలాది మంది ప్రజలునిరాశ్రయులయ్యారు. వారికీ కనీస అవసరాలు లేక బిక్కు బిక్కు మంటూకాలంగడుపుతున్నారు .విద్యా వైద్య రంగాలు నాశనం అయ్యాయని వ్యవసాయ, పారిశ్రామిక, ఇతరత్రా రంగాలు పూర్తిగా దెబ్బతినాయని అన్నారు.ప్రపంచంలో ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలకు ప్రధాన కారణం అమెరికా సామ్రాజ్యవాద వైఖరే అని అన్నారు. ప్రపంచంపై అధిపత్యం కోసం ఆయుధాల వ్యాపార విస్తరణ కోసం సహజ వనరుల కోసం చేస్తున్న అమెరికా చేస్తున్న నియంతృత్వ విధానాలను ప్రపంచం మొత్తం ఖండించాలని అన్నారు. సామ్రాజ్యవాద దేశాలు చేసే ప్రపంచ యుద్ధాల వల్ల శాంతి కనుమరుగవుతుందని ఆకలి దారిద్రం పెరిగి సంపద మరింత కేంద్రీకృతం అవుతుందని అన్నారు ప్రపంచ యుద్ధాల పెరుగుదల వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా పెట్రోల్ డీజిల్ ఆహార వస్తువుల ఎగుమతి దిగుమతులపై ప్రభావం చూపి భారతదేశము కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. భారత దేశ విదేశాంగ విధానంలో పేర్కొన్న విధంగా మన దేశం సామ్రాజ్య వ్యతిరేక వైఖరి కలిగి ఉండి అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ సంకర ప్రభాకర్ సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎల్కూర్ రంగన్న,ఆశన్న , ఐ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు మాట్లాడారు, ఏఐటియుసి జిల్లా నాయకుడు కాశిం, ప్రజా ఫ్రంట్ నాగన్న,ఏఐటీయూసీ బైక్ రిక్షా కార్మికులు ప్రభుదాస్, దర్శ్మన్న, తిమ్మప్ప,కృష్ణ, ఆటో యూనియన్ సీపీఐ నాయకులు నాగరాజు, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు

# పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సమాజాన్ని రక్షించడంలో ఎంతో దోహదపడతాయి

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 19 )





గురువారం మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కోవిడ్ వార్డును ఎమ్మెల్యే సంబంధిత ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఎ. సునీత దేవి, ప్రొఫెసర్ డా. లోకేష్ ఇతర వైద్యాధికారులు వైద్య సిబ్బందితో కలిసి మెదక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (%++ు%)లో నూతనంగా ఏర్పాటు చేసిన కోవిడ్ వార్డును లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. 12 ఐసోలేటెడ్ పడకలతో కూడిన ఈ వార్డు, ప్రారంభించడం జరిగిందని,ఈ ప్రాంతంలో కోవిడ్ సంబంధిత కేసుల పునరుద్ధరణను ఎదుర్కోవడానికి ఒక ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.తద్వారా ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితుల కోసం నిర్ధారించడానికి వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తుందన్నారు పేర్కొన్నారు. అంకితభావంతో ప్రజారోగ్య పరిరక్షణకు విస్తృత సేవలు అందిస్తున్నవైద్యులు, నర్సులు మరియు ఆసుపత్రి సిబ్బంది. అంకిత భావాన్ని ప్రశంసించారు ప్రజారోగ్యంపై అప్రమత్తత, సకాలంలో చర్యలు మరియు పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సమాజాన్ని రక్షించడంలో చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.నూతనంగా ప్రారంభించబడిన ఈ వార్డు ఇప్పుడు పూర్తిగా పనిచేస్తోంది మరియు రోగులు మరియు వైద్య సిబ్బంది భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.డబ్ల్యూ.ఐ.డి.సి. ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలని అన్నారు. టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి తీర్చిదిద్దాలి... ఎం.చందన

– గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పకడ్బందీగా అమలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం









మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలల హక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల నుంచి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు పెద్దపెల్లి జిల్లాలో అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని,మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు.గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని, ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగడానికి వీలు లేదని, ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు స్కానింగ్ సెంటర్ల పై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో బాలల హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లలకు మంచి రుచికరమైన పౌష్టికాహారం నాణ్యతకు అందించేలా చూడాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం క్రింద బాల కార్మికుల పనిచేసే పిల్లలను గుర్తించి వారికి సరైన పునరావాసం కల్పించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడా భిక్షాటనలో చిన్న పిల్లలు ఉండకుండా చూడాలని అన్నారు. తప్పి పోయిన పిల్లలను సొంత తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు ఉన్నవారికి అవసరమైన శస్త్ర చికిత్సలు పూర్తి చేయడం, వినికిడి లోపం ఉన్న పిల్లలకు యంత్రాలు అందించడం వంటి మంచి పనుల వివరాలతో ఇతర జిల్లాలకు మార్గదర్శకంగా ఉండేందుకు రిపోర్ట్ అందించాలని అన్నారు. జిల్లాలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల వివరాలు సేకరించి ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా గురుకులాలో చేర్పించామని అధికారులు తెలిపారు. పిల్లల పై జరిగే అఘాయిత్యాల నివారణకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎ సి పి, లు కృష్ణ, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

శంషాబాద్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



శంషాబాద్, జూన్ 19 (ప్రజా గొంతుక):దేశ భవిష్యత్తు నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ %–% "రాహుల్ గాంధీ యువతకు ఆదర్శం. దేశాన్ని సమానత్వం, న్యాయం పట్ల నిబద్ధతతో ముందుకు నడిపించగల నాయకుడు. విలువలతో కూడిన రాజకీయానికి ప్రతిరూపం ఆయన. భవిష్యత్ భారతదేశానికి అవసరమైన మార్గదర్శి రాహుల్ గాంధీనే" అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ అన్న, మున్సిపల్ చైర్మన్ సంజయ్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, బొబ్బిలి శేఖర్, కౌన్సిలర్లు మాక్కూర్ శ్రీకాంత్, తాజ్ బాబా, మహేందర్ ముదిరాజ్, ఎంపీటీసీ అశోక్, సర్పంచులు లింగం యాదవ్, జగన్నాథం, నజీర్ భాయ్, చందు యాదవ్, మీట్టు లింగం గౌడ్, రవీందర్ నాయక్, రవి నాయక్, చింతబాయ్, లింగామయ్య, ఉమా అన్న, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అక్రమ్, శ్రీధర్, సంజు, గణేష్, మని, అభి తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ తత్వాన్ని, నైతిక విలువలను సమాజానికి చాటిచెప్పే నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజును ప్రతి కార్యకర్త ప్రేరణగా తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# భూత్పూర్ మాజీ చైర్మన్ తల్లి సత్తార్ కమలమ్మకు శ్రద్ధాంజలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ మందడి సరోజ్ రెడ్డి నివాళులు
భూత్పూర్, జూన్ 19 (ప్రజా గొంతుక ప్రతినిధి):



భూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ మాతృమూర్తి సత్తార్ కమలమ్మ (వయసు 85) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతికి పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూత్పూర్ కు చేరుకుని, బస్వరాజ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని కమలమ్మకు గౌరవపూర్వకంగా నివాళులు అర్పించారు.అలానే, హైదరాబాద్ హైకోర్ట్ సీనియర్ అడ్వకేట్, బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి కమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. కుటుంబానికి ఈ శోకం తీరని లోటు అని ఆయన అన్నారు. కమలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఈద దేవయ్య13 వ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 19)సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని 23 వ వార్డ్ నందు సూర్యాపేట మాజీ శాసనసభ్యులు ఈద దేవయ్య 13 వ వర్ధంతి వేడుకలు ఆయన కుమారుడు ఈద ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈద ప్రవీణ్ మాట్లాడుతూ 1983 సంవత్సరంలో సూర్యాపేట శాసనసభ ఏర్పాటు అనంతరం ఎస్ సి రిజర్వేషన్ లో గెలుపొంది నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. ఆయన కడవరకు పేద ప్రజలకోసం, వారి సమస్యలు పరిష్కరించడం కోసమే పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సెలర్ వల్దాస్ దేవేందర్, బచ్చలకూరి సుధాకర్, పిట్టల నర్సి , కోడి సైదులు,వల్దాస్ ముత్తయ్య, బొజ్జ నిరన్ కుమార్, పానగంటి శాంతి, మీసాల వెంకన్న, వల్దాస్ రాము, పిడమర్తి విజయ్, వల్దాస్ శంకర్, బండారు చిన్నరాజు, వల్దాస్ నాగార్జున, పిడమర్తి కళ్యాణ్, పిడమర్తి బన్నీ, పిడమర్తి ప్రభు, పిడమర్తి ఉప్పి, పిడమర్తి మహేష్, పిడమర్తి వెంకటేష్, కనుకు ప్రశాంత్, బొజ్జ పర్శి, బచ్చలకూరి క్రాంతి, జెట్టబోయిన ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## తన తల్లి జ్ఞాపకార్థం ఒక లక్ష విరాళం అందించిన.. అనిల్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలోని శ్రీ రామాలయం ఆలయానికి తన తల్లి రామంచ రాజమ్మ జ్ఞాపకార్థంగా గురువారం లక్ష రూపాయలు అందించిన రామంచ అనిల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, రామాలయాన్ని నూతనంగా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చిరుతల రామాయణం భక్తులు అలాగే హనుమాన్ భక్తులు రామాలయ నిర్మాణ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయగా రామాలయ నిర్మాణానికి తన తల్లి జ్ఞాపకార్థంగా ఒక లక్ష రూపాయల విరాళం అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అనిల్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్,ఆలయ కమిటీ సభ్యులు బోడకుంట రామచంద్రం, ఎ%శీ%బాడి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ లు రాచర్ల రాజేశం, తీర్థాల కుమారస్వామి, గోపతి ఎల్లయ్య,బుద్దె రామస్వామి, రామడుగు వెంకటేష్, రాచర్ల రాజేశం, రేగుల రాజేశం, గటికే రాయమల్లు, రెడ్డి సదానందం, అప్పని వీరస్వామి, రాచర్ల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం దగ్గర పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు అనంతరం రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జలంధర్ ఉపాధ్యక్షుడు సాగర్ ఆధ్వర్యంలో సమీప గవర్నమెంట్ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్ల పంపిణి చేయడం జరిగింది.... ఈ కార్యక్రమం లో రాయికల్ మండలం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపిరాజు రెడ్డి ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల రమేష్, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి, కొయ్యడి మహిపాల్, నర్సయ్య,భూమన్న, భూమాగౌడ్, సుధాకర్, తిరుపతి, రాజేష్, రాజిరెడ్డి, హనుమాన్ టెంపుల్ చేర్మెన్ గంగాధర్, రామ్, రాయికల్ పట్టణ అధ్యక్షులు నాగరాజు రాజీవ్,షాకీర్,రాకేష్ నాయక్, కాటిపెల్లి శేఖర్, రాము రాంకీ, శివ, మరియు వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.......

## క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీలో ఎన్నేళ్లుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు బిమాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యూబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే "ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళ్లు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి" అని హైడ్రా చర్యలను ఖండించారు.తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఇకపై స్థానికుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమక్షంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:




దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలోని విద్యార్థుల సమక్షంలో... లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య విద్యార్థులు సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పొదెం వీరయ్య మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలను, పరిసర ప్రాంతాలను పరిశీలించి, పాఠశాల మౌలిక వసతుల గురించి విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలు అనిర్వచనీయమైనవని, భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి చెందడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా పొదెం వీరయ్య గ్రామస్తులకు తెలియజేశారు. నూతన పాఠశాల ఏర్పాటులో పొదెం వీరయ్య కృషిని అభినందిస్తూ ఆయనను గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినిల్, మండల ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, జిల్లా మీడియాఅండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ది దేవా, డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి గడ్డం బాలాజీ,డింగి సందీప్ రెడ్డి రాజారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, కారం నవీన్, బూర లావణ్య,కుర్సం మారయ్య గ్రామస్తులు పతివాడ జగదీష్ కుమార్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయి...

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పిల్లలు ఎదుగుదలలో అంగన్వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఎగబిర్యానీ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన మాట్లాడుతూ, అంగన్ వాడీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పిల్లలకు ప్రీ స్కూల్ విద్య పోషకాహారం, ఆరోగ్య సంరక్షణలో సేవలందిస్తూ విద్య, సామాజిక అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఆట పాటలతో పిల్లలకు కావాల్సిన చదువుతో పాటు, పిల్లల ఎదుగుదలకు బలమైన ఆహారం బాల్య దశలోనే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, సిడిపిఓ కవిత, సూపర్వైజర్ ప్రేమలత, టీచర్లు స్వరూప, రేఖ, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.




## రైతన్నలకు కాంగ్రెస్ పెట్టుబడి భరోసా!

షాద్‌నగర్‌కు రూ.37.80 కోట్ల ఆర్థిక సాయం

మాట నిలబెట్టిన ప్రభుత్వం %-% ఎర్రోళ్ల జగన్ అభినందనలు

షాద్‌నగర్, జూన్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి):



వర్షాకాలం పంటల సాగు ముందు రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కావడం కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ తెలిపారు.షాద్‌నగర్ నియోజకవర్గంలోని 55,925 మంది రైతులకు రూ.37 కోట్లు 80 లక్షల 75 వేల 627 రూపాయలు 'రైతు భరోసా' నిధులుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ అయ్యాయని వెల్లడించారు. ఈ నిధులు పంట విత్తనాలు, ఎరువులు, పనిముట్లు సిద్ధం చేసుకునే దశలో ఉన్న రైతులకు పెను ఊరటనిచ్చాయని వ్యాఖ్యానించారు."మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్. రైతన్నలకు అవసరమైన సమయానికి పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం మీద రైతుల్లో నమ్మకం బలపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని అన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి బాటపెడుతుందని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొకటిగా నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సాయంతో పంటల సాగు వేగంగా ప్రారంభమవుతుందన్నారు.

## స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పరిశ్రమలను ముట్టడిస్తాం

శివసేనప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వని పరిశ్రమలను ముట్టడించి శివసేన సత్తా చాటుతామని శివసేన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ బాతరాజు,పూస శ్రీనివాస్ హెచ్చరించారు.గురువారం రోజున స్థానిక జీఎం కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తులో శివసేన యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది నీళ్లు,నిధులు, నియామకాల కోసమే కానీ నేడు స్థానికేతరులకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని,స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమ యజమానులు పక్షపాతం చూపిస్తున్నారని, దీనిని శివసేన తీవ్రంగా పరిగణించి ఉద్యమాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ప్రముఖ ప్రముఖ్ శివ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వినోదుల నరసింహారావు జిల్లా నాయకులు ఎర్వ వెంకటయ్య తత్తరి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 20 జూన్ 2025

# వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన...

బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల శక్తి కేంద్ర పరిధిలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ,దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుఏరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 1 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిలో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోదీ చూపిజ్జారని తెలిపారు. 370 ఆర్టికల్ నోట్ల రద్దు- జీఎస్టీ ,మేకిన్ ఇండియా ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్నవి చారిత్రక, సాహసోపేత నిర్ణయాలు అన్నాడు. అన్నదాతలకు అండగా , విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీకి దక్కుతుంన్నారు. ప్రజల ఆశీర్వారం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరునిగా రగా మూడోసారి చూడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ప్రజ్నా ఆశీస్సులతో తెలంగాణలో ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజ్నా వ్యతిరేకత ఉందని, అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకే రాష్ట్ర ప్రజలంతా వికపి వైపు మాస్తున్నారని, మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి కొమ్మిడి కుమార్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్లకొండ శశివర్ధన్, కొమ్మిది రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ , సీనియర్ నాయకులు పింగళి సమ్మిరెడ్డి, నర్సింగోజు రమేష్, శేఖర్ మాస్టర్, మెంగాని కుమార్, ఆకుల లక్ష్మణ్, సుబ్బాని సురేష్, డి శ్రీనివాస్, అప్పని సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం గడ్డపై రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మహేశ్వరం దేవాలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,మాజీ ఎంపీపీ అధ్య నాయక్,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ రాజు నాయక్ ,పాండు నాయక్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్,మహేశ్వరం మండలం ఎస్సిసిఎల్ ఉపాధ్యాయులు వోతుల నారాయణ,అర్చన నాయక్ ,లోకేశ్వర్ రెడ్డి,మదిలాపురం పాండు ,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వినాయక నగర్ ఏఎన్ఎం వి.మంగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వినాయక నగర్ ఏఎన్ఎం వి.మంగ అన్నారు.గురువారం వాజ్పేయి నగర్ లోని ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయక నగర్ ఏఎన్ఎం వి.మంగ ఆశా కార్యకర్తలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నియంత్రణ, మలేరియా, డెంగ్యూ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతి మంగళవారము, శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. వర్షాకాలంలో ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రజలు తప్పనిసరిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అదే విధంగా దోమలను అరికట్టే విధంగా ఇంటిలో దోమ జాలీలను ఏర్పరుచుకోవాలన్నారు. కాలనీలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నిర్మూలించాలని సిబ్బందికి సూచించారు. కాలనీలో ఆశా కార్యకర్తలు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు నిర్వహించుకుని మందులను తీసుకోవడం ద్వారా జ్వరాన్ని తొందరగా అరికట్టవచ్చునని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హబ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని వినాయక నగర్ ఏఎన్ఎం వి.మంగ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి, ఆశ వర్కర్లు సరిత, యాకలక్ష్మి, ఝాన్సీ, స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఎర్రుపాలెం మండలాలకు మహర్దశ





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో మధిర మండలం వంగవీడు గ్రామ వద్ద వైరా నదిపై 600 కోట్ల రూపాయలతో అతిపెద్ద సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయబడినది. దీనిలో భాగంగా వైరా నదిపై అతి పెద్ద చెక్ డ్యాం మరియు మూడు పంప్ హౌస్ లను నిర్మించడం జరుగుతుంది. ఈ పంప్ హౌస్ లకు విద్యుత్ సరఫరా కోసం ఒక ప్రత్యేకమైన సబ్ స్టేషన్ ను వంగవీడు గ్రామం వద్ద నిర్మించడం జరుగుతుంది. ఈ మూడు పంప్ హౌస్ లో ఒకటి వంగవీడు నుండి నాగవరపాడు-మర్లపాడు మధ్యలో సాగర కాలువకు అనుసంధానం రెండవది జమలాపురం కాలువ వరకు మూడవది నరసింహాపురం(మైలవరం) కాలువకు వీటిని అనుసంధానం జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశం నాగార్జున సాగర్ యొక్క జలాలు ఈ రెండు మండలాలకు అందకపోవడం వల్ల రైతుల సాగునీటి కష్టాలను తీర్చడం కోసం ఈ ప్రాజెక్ట్ నిర్మించడం జరుగుతుంది.దీన్ని నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేయబడినవి. అతి త్వరలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపనకు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ ఇరిగేషన్ డిఈ నాగబ్రహ్మం ఇరిగేషన్ జేఈ శాంతి ,మాజీ ఎంపిటిసి అయిలూరి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి,భుక్యా గోరియా చెరుకూరి సురేష్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి పలగాని మురళి,ఇతరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యం

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద గురువారం స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని దేశ భద్రత విషయంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రానికి ఇట్టి విషయంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబించిన వైఖరి ప్రజలను విస్మయానికి గురి చేసిందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన జూడో యాత్ర తో ఆయన పరిణితి చెందిన విధానం, నిబద్ధత, అంకుటిత దీక్ష, సత్తా దేశ ప్రజలందరూ గమనించారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తన వాణి వినిపించగా.. చివరకు నరేంద్ర మోడీ దిగి వచ్చి జన గణనతో పాటు కుల గణన చేపడుతామని పేర్కొన్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కానీ జన గణన ఉత్తర్వులలో కుల గణన ప్రస్తావన లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు. భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూసేందుకు దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, డి. దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గాంధీ కుటుంబ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి రాహుల్ గాంధీ కి బచ్చన్నపేట మండలం నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా



అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుని తెలంగాణలో కులగనణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని తెలిపారు.దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు.దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, ఎండి మసూద్, బాలకిషన్, గిద్దెల రమేష్, జిల్లా రాజేశ్వర్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, జంగిలి స్వామి, వంచ వెంకటరెడ్డి, గుట్ట డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నాయకులు శ్యాంసుందర్, గని గౌడ్, నీల రమేష్, పస్తం పోశయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్ ,వద్ది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక/జనగామ, జూన్19:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృషమూర్తి,కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగారబోయిన జానకిరాములు,నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.









